క్లుప్తంగా

మహిళలకు అండగా 'సఖి'



కాజీపేట అర్బన్: బాధిత మహిళలు, బాలికలకు సఖి సెంటర్ అండగా ఉంటోందని సఖి వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ వినీల తెలిపారు. హనుమకొండ కేఎల్ఎన్.రెడ్డి కాలనీలోని తుషారా ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యాసంస్థలోని విద్యార్థులకు సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినీల మాట్లాడుతూ మహిళలు ఆపదలో ఉన్నప్పుడు 0870 – 2452112, టోల్ ఫ్రీనంబర్ 181కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది కరుణ, తుషారా సొసైటీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల సందర్శన



కాశిబుగ్గ: వరంగల్ లేబర్‌కాలనీలోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలను అదనపు కలెక్టర్ శ్రీవత్స గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో నేషనల్ ఆయుష్ మిషన్ (నామ్) స్కీం కింద రూ.35 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ గణేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ తదితరులు ఉన్నారు.

సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసుకోవాలి

హన్మకొండ: ప్రతీ మూడేళ్లకోసారి సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని అస్కీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజ్‌మోహన్‌రెడ్డి సూచించారు. ఎక్సైజ్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాలినే భరత్‌బాబు అధ్యక్షతన సెప్టిక్ ట్యాంకుల శుభ్రతపై అస్కి, మారి సంస్థల ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మారి సంస్థ కోఆర్డినేటర్ పరశురాములు మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సెప్టిక్ ట్యాంకుల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక కన్వీనర్ పుల్లూరు సుధాకర్, వికాస్‌నగర్, భవానినగర్, గోకుల్‌నగర్, సరస్వతి నగర్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రేపు జోనల్ స్థాయి కబడ్డీ ఎంపికలు

వరంగల్ స్పోర్ట్స్: ఈనెల 4వ తేదీన హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో హనుమకొండ జోనల్‌స్థాయి మెన్ అండ్ ఉమెన్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు జోనల్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మహ్మద్ అక్రమ్‌ఖాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జోనల్ పరిధిలోని హనుమకొండ, కాజీపేట, ఐనవోలు మండలాలకు చెందిన క్రీడాకారులు హాజరు కావాలని సూచించారు. హనుమకొండలో 8న జరగనున్న ఇంటర్ జోనల్ టోర్నమెంట్‌కు ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలి



న్యూశాయంపేట: పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం మైనార్టీ ఇంగ్లిష్ మీడియం గురుకులాల్లో చేర్పించాలని హనుమకొండ కేయూ క్రాస్‌రోడ్డులోని వరంగల్ బాలికలు –1 గురుకులం ప్రిన్సిపాల్ దాసరి కృష్ణకుమారి సూచించారు. ఈమేరకు అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా హనుమకొండలోని పలు ప్రాంతాల్లో గురువారం పర్యటించి పాఠశాలల సౌకర్యాలు, తదితర వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కనీజుల్ సర్తాజుల్ వరా, మేరాజ్ సుల్తానా, సైదాబాను, తాహెరా, మెహిసిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమసేవ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హసన్‌పర్తి: జాతీయ ఉత్తమసేవ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మీడియా అకాడమి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఇసంపల్లి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ, హసన్‌పర్తి, వర్ధన్నపేట మండలాలకు చెందిన ప్రజాసేవకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా రంగం, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ జాతీయ అవార్డు, ఉత్తమసేవ అవార్డు, జ్యోతిరావుపూలే అవార్డు, సావిత్రీబాయిపూలే అవార్డు, మదర్‌థెరిస్సా అవార్డు, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందజేయనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు 93931 84564, 97012 44568 నంబర్లలో సంప్రదించాలని వేణు సూచించారు.

హన్మకొండ: హనుమకొండలోని కాళోజీ విగ్రహం వద్ద కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు



ఖిలా వరంగల్: వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు



కేంద్ర బడ్జెట్‌పై వామపక్షాల నిరసన

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, విభజన హామీలను విస్మరించిందని వామపక్ష నాయకులు విమర్శించారు. ఈమేరకు సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐడబ్ల్యూ, సీఐటీయూ నాయకులు ఆందోళన చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నయీంనగర్‌లో.. ఏఐఎస్ఎఫ్ నాయకులు



లేబర్‌కాలనీలో.. ఎస్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు



కరీమాబాద్‌లో.. సీఐటీయూ నాయకులు



కాజీపేట చౌరస్తాలో ఆందోళన చేస్తున్న సీపీఐ కార్యకర్తలు



పోచమ్మమైదాన్ జంక్షన్‌లో..

కలెక్టర్ సిక్తాకు అభినందనల వెల్లువ



జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తికి మొక్క అందజేస్తున్న కలెక్టర్ సిక్తా



కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో టీఎన్జీవోస్ నాయకులు



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న తహసీల్దార్లు, తదితరులు

హన్మకొండ అర్బన్: హనుమకొండ కలెక్టర్‌గా బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించిన సిక్తా పట్నాయక్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈమేరకు ఆమెను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందించి అభినందనలు తెలిపారు. – హన్మకొండ అర్బన్

మానవత్వంతో ప్రపంచాన్ని జయించవచ్చు

హసన్‌పర్తి: మానవత్వంతో ప్రపంచాన్ని కూడా జయించవచ్చని పోలీస్ కమిషనర్ రంగనాథ్ అన్నారు. అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎల్లాపురం సమీపంలో ఏర్పాటు చేసిన మైదానంలో పోటీలను సీపీ ప్రారంభించి మాట్లాడారు. అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ అరూరి గట్టుమల్లు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రటరీ అరూరి విశాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ మహ్మద్ అబ్దుల్‌బారి, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న సీపీ రంగనాథ్

'ఏసీడీ' పేరిట అదనపు దోపిడీ



హన్మకొండ: నిరసన తెలుపుతున్న నాయకులు



హసన్‌పర్తి: ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

హన్మకొండ: సామాన్య ప్రజలపై ఏసీడీ చార్జీల పేరుతో ప్రభుత్వం భారం మోపుతోందని సీపీఎం దక్షిణ మండల కమిటీ సభ్యుడు నోముల కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీడీ అదనపు విద్యుత్ బిల్లులను నిరసిస్తూ హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ఎదుట సీపీఎం సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. కార్యక్రమంలో యాకయ్య, రాజేందర్, ఎ.వెంకటేశ్వర్లు, జడ రమేష్, అర్షం రాంభీ, సంపత్, శ్వేత, కావ్యశ్రీ, చామంతి, రాధిక పాల్గొన్నారు.

అదనపు భారం సరికాదు

హసన్‌పర్తి: చింతగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సేవలపై పన్నులు పెంచుతూ సామాన్యుల నడ్డి విరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లా అశోక్, మంద సుచందర్, దేవరకొండ రమేష్, జూకంటి పద్మ, సుమన్, సురేందర్, లత, మౌనిక, అనిఫా, అజమ తదితరులు పాల్గొన్నారు.

వేణుమాధవ్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ విద్యావిభాగం పరిశోధకుడు వేణుమాధవ్‌కు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. ది యూసేజ్ ఆఫ్ ఐసిటీ ఇన్ టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ – ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి వేణుమాధవ్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మహేందర్‌రెడ్డి తెలిపారు. విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి పర్యవేక్షణలో వేణుమాధవ్ తన పీహెచ్‌డీని పూర్తిచేశారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలు

కాళోజీ సెంటర్: 2023–24 విద్యా సంవత్సరంలో మోడల్ స్కూళ్లలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ వాసంతి తెలిపారు. ప్రతీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో 100, 7నుంచి 10వ తరగతి వరకు పరిమిత ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 15లోపు htttp://telanganams.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ విద్యార్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125 ప్రవేశ రుసుంగా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు.

క్రీడాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి



బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కాశిబుగ్గ: క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. నగరంలోని ఓసిటీ ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. నగరంలో స్టేడియాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్ఓ ఇందిర, కార్పొరేటర్లు వసుకల బాబు, దిడ్డి కుమారస్వామి, నాయకులు కుందారపు రాజేందర్, ఈటల ఉమామహేందర్, కోచ్‌లు సత్యవాణి, కైలాష్ యాదవ్, కౌసల్య, ఏఈ కుమారస్వామి, రాజేందర్, మౌనిక పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

హన్మకొండ చౌరస్తా: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకంపై తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు హనుమకొండ చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, సంఘం బాధ్యులు కొత్తగట్టు బ్రహ్మం, అలుగోజు కృష్ణమూర్తి, రామోజు నాగ, వీణవంక సదానందం, గజ్జెల వీరన్న, పొడిశెట్టి విష్ణువర్ధన్, చక్రపాణి పాల్గొన్నారు.



పాలాభిషేకంలో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

నిరుపేదలకు అండగా కేసీఆర్ సర్కారు

హన్మకొండ: నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటోందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను చీఫ్‌విప్ గురువారం పంపిణీ చేశారు.

నిరుపేదల ఆరోగ్యానికి ఆసరా

కాజీపేట అర్బన్: నిరుపేదల సంపూర్ణ ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ తోడ్పడుతోందని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, ఆలకుంట వెంకన్న, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



హన్మకొండ: చెక్కులు అందిస్తున్న చీఫ్‌విప్

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



కుట్టుమిషన్ అందజేస్తున్న సుందర్‌రాజ్, తదితరులు

న్యూశాయంపేట: ఉచిత కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ కోరారు. హనుమకొండ ములుగురోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో మైనార్టీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో పేద మహిళలు కుట్టు శిక్షణలో శిక్షణ పొందారు. ఈమేరకు వారికి గురువారం సర్టిఫికెట్లు అందజేసి, ప్రతిభ కనబరిచిన ఆరుగురు మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఐఎఫ్ చైర్మన్ డాక్టర్ అనీస్ సిద్దిఖీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, టెమ్రిస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, సయ్యద్ మసూద్, మహ్మద్ నయీమొద్దీన్, సంస్థ సభ్యులు నదీమ్‌బేగ్, సలీం అహ్మద్, మాషూఖ్‌రబ్బానీ, మసూద్ మిర్జా, ఎంఏ.కలీం, సయ్యద్ అక్బర్, ఆలంఖాన్, నాజ్‌నీన్ వాహెద్, ఎంఏ.నయీం, నవీద్, సర్తాజ్, మేరాజ్‌సుల్తాన తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం

హన్మకొండ: కార్మికులు సంఘంగా ఏర్పడి ఐక్యంగా ముందుకు సాగుతూ సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ గోకుల్‌నగర్ జంక్షన్, పూరిగుట్ట పోలీస్‌కాలనీలో కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ అడ్డాలను నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో గోకుల్‌నగర్ జంక్షన్ కాకతీయ ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.రఘు, పూరిగుట్ట పోలీస్‌కాలనీ కాకతీయ ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రామకృష్ణ, రాష్ట్ర సలహాదారు ఎం.దేవేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, గ్రేటర్ వరంగల్ మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ముస్తాక్ నేహాల్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్‌రాజు పాల్గొన్నారు.



పూరిగుట్ట అడ్డాను ప్రారంభిస్తున్న రాజేందర్‌రెడ్డి

అవసరమైతే కంటి ఆపరేషన్లు

హసన్‌పర్తి: కంటి సమస్యతో బాధపడుతున్న వారికి అవసరమైతే ఆపరేషన్లు కూడా చేయించనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హసన్‌పర్తి మండలం అన్నాసాగరంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ అమితారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏసీపీ కృపాకర్

మామునూరు: హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను మామునూరు సబ్ డివిజన్ ఏసీపీ కృపాకర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు.

కాజీపేట రూరల్: ప్రశాంత్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను మడికొండ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు కలిశారు.



కంటి పరీక్షను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేష్

సంక్షిప్తంగా

పశువులకు బ్రూసెల్లోసిస్ టీకాలు

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం పెగడపల్లిలో పశువులకు గురువారం బ్రూసెల్లోసిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జేవీఓ ఎండీ.అజీంపాషా మాట్లాడుతూ గర్భకోశ వ్యాధులు రాకుండా పశువులకు టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. కలుషితమైన మేత, నీరు కారణంగా వ్యాధికారక సూక్ష్మజీవితో ఈ వ్యాధి వ్యాప్తి చెందుతోందని వివరించారు. తీవ్రమైన జ్వరం, కీళ్లనొప్పులు ఈ వ్యాధి లక్షణాలని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది ఇష్తెకార్ అలీ, మహేష్, రైతు సుఖేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందీ ఓరియంటేషన్ ప్రోగ్రాం

హసన్‌పర్తి: పదవ తరగతి హిందీ సబ్జెక్ట్ బోధిస్తున్న ఉపాధ్యాయులకు గురువారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హసన్‌పర్తిలో జరిగిన కార్యక్రమంలో హసన్‌పర్తి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలపూర్ మండలాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా డీసీఈబీ కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మంచి గ్రేడ్ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాంకిషన్‌రాజు, ప్రధానోపాధ్యాయులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రంగంలో విస్తారంగా అవకాశాలు

నయీంనగర్: ఐటీ రంగంలో స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, కెరీర్‌లో విస్తారంగా అవకాశాలు ఉన్నాయని కెనడా పాయింట్ క్లిక్ కేర్ టెక్నాలజీ ఆర్కిటెక్ట్ రచన గుర్రపు తెలిపారు. కిషన్‌పుర సీడీయూ ఐఐసీ సెల్ ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులతో గురువారం ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ ప్రోగ్రాంలో రచన.. తన 12ఏళ్ల ఐటీ అనుభవాన్ని వారికి వివరించారు. కాబోయే ఎంటర్‌ప్రెన్యూర్లకు, కొత్త స్టార్టప్‌లను ప్రారంభించే వారి కోసం యూట్యూబ్‌లో 28అంశాలపై థిస్ అండ్ దట్ విత్ రచన వీడియోలలో కొత్త ఆలోచనలు పొందుపరిచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ జి.దామోదర్, ప్రొఫెసర్లు శంకర్‌లింగం, కృష్ణమాచారి, చేరాలు, సురేష్, రాంబాబు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

న్యూశాయంపేట: వరంగల్ ఇస్లామియా విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రూప్ –4 అభ్యర్థులకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఇస్లామియా ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు మహ్మద్ అఫ్జల్ మొహియొద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వంద మంది నిరుద్యోగులకు విషయ నిపుణులతో శిక్షణ అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వరంగల్, హనుమకొండ, కాజీపేటకు చెందిన అభ్యర్థులు.. శిక్షణ కోసం తమ దరఖాస్తులను వరంగల్ కాస్మో ఆప్టికల్స్, నిజాంపుర మండిబజార్‌లో ఉన్న కార్యాలయంలో ఈనెల 8లోపు అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 80088 73432, 98489 53731 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రిటైర్డ్ హవల్దార్‌కు ఘన స్వాగతం

కాజీపేట రూరల్: రిటైర్డ్ హవల్దార్ దయాకర్‌కు మడికొండలో గురువారం ఘన స్వాగతం పలికారు. దేశ సరిహద్దుల్లో పనిచేసి పదవీ విరమణ పొంది మడికొండకు చేరుకున్న దయాకర్‌కు కుటుంబ సభ్యులు, ఆత్మీయ మిత్రులు, స్థానికుల పూలమాలలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు కాశీశ్వరపు రాజేందర్, ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

హసన్‌పర్తి: ఇటీవల అనారోగ్య సమస్యలతో ముచ్చర్లకు చెందిన గుడికందుల సరోజన మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబానికి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను స్థానికుడు వెంకటేశ్వర్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, చిర్ర రాజేష్, రాజు, దామెర శ్యాం, సాయిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

కాజీపేట: ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 61వ డివిజన్ వెంకటాద్రినగర్ కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని వివరించారు. సమావేశంలో ఎస్సై మాచర్ల శ్వేత, కాలనీవాసులు పాల్గొన్నారు.

స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆవిర్భావం

కేయూ క్యాంపస్: స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి వరంగల్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ వద్ద గురువారం నిర్వహించారు. అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం అనే నినాదంతో నిరంతరం పోరాడుతున్నట్లుగా యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ బాధ్యుల మారెపల్లి మనోజ్, బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ బొట్ల మనోహర్, స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు కన్నూరి నాగరాజు, యశ్వంత్, అరవింద్, నరేంద్ర పాల్గొన్నారు.

నియామకం

హన్మకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ఎస్సీ సెల్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా దామెర కరుణను నియమించినట్లు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల రాజారాం తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కరుణ కృతజ్ఞతలు తెలిపారు.

రేపు వ్యవసాయ మార్కెట్‌లో సమీక్ష

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఈనెల 4న ఉదయం 11 గంటలకు సమీక్ష నిర్వహించనున్నట్లు వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి తెలిపారు. గత పాలకవర్గం పదవీ కాలం గడువు ముగిసిన తర్వాత ఈఐదు నెలల 15 రోజుల్లో జరిగిన కార్యకలాపాలపై వివరించనున్నారు. ఈ సమీక్షలో మార్కెట్‌కు వచ్చిన ఆదాయం, ఉద్యోగుల జీతాల కోసం ఇతర మార్కెట్ల నుంచి తీసుకొచ్చిన అప్పులు, గతంలో రూ.14 కోట్లతో మార్కెట్‌లో చేపట్టిన అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు, మార్కెట్‌లో చేట్టాల్సిన ఇతర పనులపై సమీక్షించనున్నట్లు దిడ్డి భాగ్యలక్ష్మి తెలిపారు.

ఎంఈఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎంజీఎం: మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) –2023 క్యాలెండర్‌ను ఎంజీఎం ఆర్ఎంఓ దిలీప్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు, వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లె ఉదయ్, ముఖ్య సలహాదారు కొత్తూరి ప్రభాకర్, రాష్ట్ర నాయకులు ఆకారపు మురళి, తోట శ్రీనివాస్, అశోక్, భిక్షపతి, సంజీవ్, మమేందర్, ఆనంద్, లింగమ్మ, నీల, రాధ, లత, ఉమ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూములను పేదలకు పంచాలి

కరీమాబాద్: ఆక్రమణకు గురైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. వరంగల్ ఉర్సు శివారులోని వివిధ సర్వే నంబర్లలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు నిలువ నీడలేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి గడ్డం నాగార్జున, సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నాయకులు నగేష్, రాం, శ్రీను, రాకేష్, అశోక్ పాల్గొన్నారు.



భూములను పరిశీలిస్తున్న నాయకులు